కరదీపిక
2

# సురక్షిత మరియు ఆరోగ్యకరమైన పాఠశాల వాతావరణాన్ని సృష్టించడానికి వ్యక్తిగత - సామాజిక లక్షణాలను అభివృద్ధి చేయడం

# DEVELOPING PERSONAL - SOCIAL QUALITIES FOR CREATING A SAFE & HEALTHY SCHOOL ENVIRONMENT

## అవలోకనం :

ప్రభావశీలురైన సౌకర్యకర్తలుగా (ఫెసిలిటేటర్స్) ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తారు. వారు విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించటం, భావాత్మక నైపుణ్యాలను అందించటంతోపాటు, వారిలో వ్యక్తిగత – సామాజిక లక్షణాలను, వ్యక్తిగత – సామాజిక సంబంధాలలో అవసరమైన భావవ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందిస్తారు. తద్వారా విద్యార్థులు వారి వ్యక్తిగత సామాజిక మరియు విద్యారంగాలన్నింటిలో ఉత్తమమైన పనితీరును ప్రదర్శించగలుగుతారు.

సంరక్షణ, పట్టింపు, సున్నితత్వం, అంగీకారం, సహానుభూతి, సహకారం మొదలైన లక్షణాలు అలవరచుకోవటం మరియు ప్రదర్శించటం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర వాటాదారులు తరగతి గది / పాఠశాలలో అభ్యసనకు అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి దోహదపడుతారు. అభ్యసన జరగాలంటే ఈ రకమైన వాతావరణం తప్పనిసరి.

21వ శతాబ్దంలో కాల్పనిక జగత్తు (Virtual World) పరస్పర సహకారం కొరకు అసంఖ్యాకమైన అవకాశాలు ఉన్నాయి. పర్యవసానంగా వాస్తవ ప్రపంచంలో అర్థవంతంగా ఇతరులతో వ్యవహరించాల్సిన అవసరం తగ్గిపోతూ ఉంది. కానీ సమర్థవంతమైన భావవ్యక్తీకరణ కోసం, విద్యార్థులలో వాస్తవిక ప్రపంచ విలువలను పెంపొందించటం, ఆరోగ్యకరమైన వ్యక్తిగత సంబంధాలను పెంపొందించే సామర్థ్యాలను కలిగించే అవసరం ఉంది. ఈ నైపుణ్యాలు ఇంటిలో, కుటుంబ సభ్యులతో మరియు స్నేహితులతోనూ విద్యార్థులకు ఉండే వ్యక్తిగత సంబంధాలకేకాక, పాఠశాలలో ఒక సమర్థవంతమైన మరియు అనువైన బోధనాభ్యసన వాతావరణాన్ని నిర్మించడానికి అవసరం. ఇలాంటి వాతావరణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు "సమర్థవంతంగా వ్యవహరించి అభ్యసనా విధానాన్ని ఒక అర్థవంతమైన ప్రక్రియగా మలచగలుగుతారు.

ఈ మాడ్యూల్ విద్యార్థులలో వ్యక్తిగత – సామాజిక లక్షణాలు పెంపొందించడానికి మార్గదర్శనం చేస్తుంది. ఈ లక్షణాల గురించి తమను తాము అంచనా వేసుకోవడానికి, విద్యార్థులతో మెలిగినప్పుడు వాటిని ప్రదర్శించటానికి, రాష్ట్ర విషయనిపుణుల బృందాలకు మరియు ఉపాధ్యాయులకు సహాయపడుతుంది.

SCERT TELANGANA

**అభ్యసనాలక్ష్యాలు**

- వ్యక్తిగత – సామాజిక లక్షణాల గురించి వారి అవగాహనను పెంచటం.
- అభ్యాసకులలో ఆ లక్షణాల అభివృద్ధి కోసం వారి సొంత వ్యక్తిగత సామాజిక లక్షణాల గురించి ఆలోచించటం.
- తరగతి గదిలో మార్గదర్శనం చేయడానికి అవసరమైన లక్షణాలు, నైపుణ్యాలను అభివృద్ధిచేయడం.
- ప్రతి ఒక్కరూ అంగీకరించేటట్లు, ఆత్మవిశ్వాసం, శ్రద్ధ మరియు పరస్పర పట్టింపు కలిగిఉండేటట్లు పాఠశాలలు / తరగతి గదుల వాతావరణాన్ని నిర్మించడం.

## అవగాహనాభివృద్ధి (Develop Understanding):

కింది విభాగంలో వ్యక్తిగత – సామాజిక లక్షణాల అవగాహన పెంపొందించడానికి, పాఠశాలలో వ్యక్తిగత – సామాజిక లక్షణాలను పెంపొందించడానికి మరియు అభ్యాసకుడిని అర్థం చేసుకోవడానికి ఉన్న అవకాశాల గురించి అవగాహన పెంపొందించే ప్రయత్నం జరిగింది.

## వ్యక్తిగత – సామాజిక లక్షణాలు :

విద్యార్థుల జీవితాలలో పాఠశాల ఒక ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమిస్తుంది. వారు పాఠశాలలో గడిపే సంవత్సరాల దృష్ట్యా చూస్తే ఇది మరింత ముఖ్యమైనది. విద్యార్థులు పాఠశాలలో విభిన్న అనుభవాలను పొందుతారు. (అభ్యాసం, తరగతి గది బోధన, సూచనలు, ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు మరియు ఇతర విద్యార్థులతో విజయం లేదా వైఫల్యం, సంరక్షణకు సంబంధించినవి). ఇవి వారి జీవితాల మీద అంతులేని ప్రభావాన్ని చూపుతాయి. పాఠశాల వాతావరణం విద్యార్థులకు వారి వ్యక్తిగత – సామాజిక లక్షణాలను పెంపొందించడానికి ఒక సందర్భాన్ని కల్పిస్తుంది. ఇది వారి జీవితంలోని అన్ని అంశాలను వారి అభ్యాసం మరియు ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది.

విద్యార్థులు అభ్యసనలో భావాలు మరియు భావోద్వేగాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఆనందం(joy), సంతోషం (happiness) , ఉత్సాహం మొదలైన సానుకూల భావాలు ప్రేరణను పెంచుతాయి. అవి అభ్యసన, పనితీరును సులభతరం చేస్తాయి. ప్రతికూల భావాలు మరియు భావోద్వేగాలు ఉదా: కోపం, విచారం, అపరాధం, అభద్రత మరియు శిక్ష యొక్క భయం, ఎగతాళి, కళంకాన్ని కలిగించే ముద్రల (labels) వంటి సంబంధిత భావనలు సాధారణంగా ప్రేరణను గాడి తప్పిస్తాయి మరియు అభ్యాసంలో జోక్యం చేసుకుంటాయి. అందువల్ల విద్యార్థులు తరగతి గదులకు భావోద్వేగాలతో, విద్యార్థిగా ఉండటం అంటే ఏమిటో ఒక అభిప్రాయంతో వస్తారని గుర్తించడం ముఖ్యం. విద్యార్థులకు సురక్షితమైన మరియు అంగీకరించి భావన కలిగించడం కోసం సకారాత్మక తరగతి గది వాతావరణం అవసరం. ఉపాధ్యాయులు విద్యార్థుల గురించి తెలుసుకోవడానికి మరియు వారికి సహాయపడటానికి, వారి గురించి శ్రద్ధ వహించడానికి ఆసక్తి కలిగి ఉన్నారని తెలియపర్చినపుడు విద్యార్థులు సురక్షితంగా మరియు మానసికంగా భద్రంగా ఉండటమే కాకుండా వారి రోజువారి పరస్పర చర్యలలో అలాంటి లక్షణాలను ప్రతిబింబించే ప్రయత్నం చేస్తారు.

SCERT TELANGANA

అందువల్ల పిల్లల అభ్యసనం మరియు సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు నైపుణ్యాల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

పాఠశాలలో విభిన్న నేపథ్యాల విద్యార్థులు వారి ప్రత్యేక అనుభవాలు, వ్యక్తిగత లక్షణాలు, ఆసక్తి మరియు సామర్థ్యాలతో వివిధ సమూహాలలో పనిచేసేటప్పుడు అవి వారి వ్యక్తిగత–సామాజిక లక్షణాల అభివృద్ధికి దోహదం చేస్తాయి. విద్యార్థుల వ్యక్తిగత–సామాజిక లక్షణాలు, సామర్థ్యం వారి జీవితంలోని ప్రతి అంశంలో తగిన నిర్ణయాలు తీసుకోగల నమ్మకమైన వ్యక్తులుగా మారడానికి తోడ్పడుతాయి.

సమర్థవంతమైన సహాయక ఉపాధ్యాయులు అభ్యాసకుల నమ్మకాలు, వారి భావాలు, వారి ఆలోచనా విధానాలు మరియు ప్రవర్తనలో, మార్పును సులభతరం చేయగలరు. తద్వారా వారు వారి వ్యక్తిగత మరియు సామాజిక జీవితంలోని ప్రతి అంశంలోనూ తమ స్థాయిని ఉత్తమంగా కొనసాగిస్తారు. వ్యక్తిగతంగా మరియు సామాజికంగా, విద్యాసంబంధపరంగాను ఉత్తమ ప్రదర్శన చేయగలుగుతారు.

తరగతి నిర్వహణ, భావవ్యక్తీకరణ, క్రమశిక్షణా పద్ధతుల్లో నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు సానుకూల అభ్యసన వాతావరణాన్ని సృష్టిస్తారు. వారి సబ్జెక్టుల్లో బాగా ప్రావీణ్యం కలిగి ఉండటం ముఖ్యం. కానీ విద్యార్థులు అర్థం చేసుకునే విధంగా అవసరమైన భావనలను వ్యక్తీకరించడం ఇంకా ముఖ్యం. ఉపాధ్యాయులు వారి సమర్థవంతమైన వ్యక్తీకరణ నైపుణ్యాల ద్వారా విద్యార్థులకు అర్థవంతంగా మరియు సమర్థవంతంగా వ్యక్తీకరించటం నేర్పిస్తారు. వ్యక్తిగత – సామాజిక లక్షణాలను పెంపొందించడం మరియు ప్రదర్శించడం ద్వారా వారు పాఠశాలలో విద్యార్థులను మరియు ఇతరులను మరింత సహాయక మరియు ప్రోత్సాహకరమైన మార్గాల్లో సంరక్షిస్తారు, ప్రవర్తనా మార్గదర్శకాలను నిర్దేశిస్తారు. అందువల్ల ఉపాధ్యాయులు వారి సొంత సామర్థ్యాలు మరియు నైపుణ్యాల ద్వారా వారి విద్యార్థులలో వాటిని పెంపొందించగలుగుతారు.

**ఉపాధ్యాయులు తమలో మరియు ఇతరులలో వ్యక్తిగత సామాజిక లక్షణాలను గుర్తించే కృత్యం :**

- ఉపాధ్యాయులను గ్రూపులుగా కూర్చోబెట్టండి.
- ప్రతి గ్రూపులో, పాల్గొనేవారిని వారు ఆరాధించే వ్యక్తుల జాబితాను రూపొందించమని అడగండి. ఈ వ్యక్తులు వారి కుటుంబం, పొరుగువారు, కార్యాలయం, తరగతికి చెందిన వారు కావచ్చు.
- ఈ వ్యక్తులకు ఉన్న మంచి లక్షణాల గురించి వారు చర్చిస్తారు.
- సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని భావించే లక్షణాల జాబితాను తయారుచేస్తారు.
- జట్టు పనిలో భాగంగా పై లక్షణాలలో తమకు గల లక్షణాల జాబితా తయారుచేస్తారు.

## వ్యక్తిగత – సామాజిక లక్షణాలను పెంపొందించడానికి పాఠశాలలోగల అవకాశాలు :

విద్యాప్రణాళిక (Curriculum) జ్ఞానాభివృద్ధితోపాటు వ్యక్తిగత–సామాజిక సామర్థ్యాల అభివృద్ధికి కల్పిస్తుంది. ఉపాధ్యాయులు వీటిని గమనించాలి. విషయాన్ని బోధించే సమయంలో నిర్వహించే బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా కొన్ని లక్షణాలు వృద్ధిచెందడాన్ని ఉపాధ్యాయులు గమనించాలి. ఉదాహరణకు సామాన్యశాస్త్రం, సాంఘికశాస్త్రం పాఠ్యపుస్తకాల్లో ఇచ్చిన జట్టులను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సొంతంగా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం, బృందాలతో కలిసి పనిచేసే లక్షణాలు పెంపొందుతాయి. ఆరోగ్యం, క్రీడలు, శారీరక విద్య, కళల విద్య ద్వారా లక్షణాల అభివృద్ధికి గణనీయంగా జరుగుతుంది.



SCERT TELANGANA

వార్షికోత్సవం, పండుగలు జరుపుకోవడం, మధ్యాహ్నభోజనం, తోటపని, పర్యావరణ బృందం (ఎకోక్లబ్), యువజన సంఘం (యూత్‌క్లబ్) ఉదయం ప్రార్థన సమావేశం వంటివి జరుపుకోవటంవల్ల పర్యావరణ పరిరక్షణ పట్ల సున్నితత్వం, జట్టుపని, సమస్యల పరిష్కారం, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత వంటి సామాజిక – వ్యక్తిగత లక్షణాలు మరియు జీవిత నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి.

ఈ రోజులలో ప్రాథమికోన్నత దశలోని వృత్తిపూర్వక విద్యకు ప్రాధాన్యత ఉంది. 6వ తరగతి నుండి ప్రారంభయ్యే వృత్తివిద్య కోసం పాఠశాలలు కొన్ని ఉత్పాదకతనుపెంచే కార్యకలాపాలను గుర్తించి వాటిని గణితం, విజ్ఞాన శాస్త్రం మొదలైన వాటితో అనుసంధానించాలి. ఉదాహరణకు చరిత్రను బోధించేటప్పుడు వివిధ పురావస్తు, ప్రదర్శనశాలల స్మారక చిహ్నాల సందర్శన కోసం ఉపాధ్యాయులు ప్రయాణ మరియు పర్యాటకరంగ ఆలోచనను వృత్తిలో ఒకటిగా పరిచయం చేయవచ్చు. దీనిని బోధించేటప్పుడు విద్యారంగాన్ని ప్రామాణికంగా తీసుకోవాలి. ఇది తొమ్మిదో తరగతిలో విద్యార్థులు తమ వృత్తి విద్యా కోర్సును ఎంచుకోవడానికి సహాయపడుతుంది. వృత్తి పూర్వక విద్యతో అనుసంధానించే కృత్యాలను నిర్వహించడంవల్ల, స్వయం నిర్ణాయక శక్తి, సమస్యా పరిష్కారం, భావవ్యక్తీకరణ అనే వ్యక్తిగత – సామాజిక లక్షణాలు అభివృద్ధి చెందుతాయి.

## అభ్యాసకులను అర్థం చేసుకోవడం :

విద్యార్థుల జ్ఞాన, సామాజిక – వ్యక్తిగత అభివృద్ధిని పరిశీలించేటపుడు ఉపాధ్యాయులు ఎలిమెంటరీ దశలోని అభ్యాసకుల వివిధ విద్యా, వ్యక్తిగత మరియు సామాజిక – భావోద్వేగ అవసరాలను గమనించగలుగుతారు. అవి...

> **గ్రంథాలయం – మంచి వనరు**
>
> లైబ్రెరీ అనేది కథలు / పుస్తకాలపై చర్చను బాహ్య పఠనం, కథలు చెప్పుట, కృత్యాలు, కథలు, పుస్తకాలు మొదలైన వాటిపై ప్రతిస్పందించుట ద్వారా నిర్వహించే స్థలం.

- ఇల్లు / ప్లే స్కూల్ నుండి సాధారణ పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరడం, వెళ్ళడం.
- పాఠశాల, పాఠశాలలోని వ్యక్తులతో సర్దుబాటుకావడం.
- తన స్వీయ కార్యకలాపాల గురించి ప్రత్యేకించి విద్యావిషయాల గురించి బాధ్యత వహించడం.
- పై లక్షణాలు పెంపొందించడానికి మంచి బాలసాహిత్యం ఒక ముఖ్యమైన వనరు.
- స్వీయ భౌతిక, సాంఘిక ఉద్వేగాల అవగాహనను పెంపొందించుకుంటూ తన ప్రత్యేకతను అర్థంచేసుకోవడం.
- స్వీయ గుర్తింపును మరియు ఆత్మగౌరవాన్ని అభివృద్ధిపరచడం.
- ఆరోగ్యకర అలవాట్లను అభివృద్ధి చేయడం (ఆరోగ్యకరమైన ఆహారం పరిశుభ్రత మరియు వ్యక్తిగత వస్తువులను సక్రమంగా సర్దుకోవడం).
- సమవయస్కులతో ఆరోగ్యకరమైన సంబంధాలు ఏర్పరచుకోవడం.
- ఆరోగ్యకరమైన సామాజిక సంబంధాలను పెంపొందించడానికి తగిన సామాజిక నైపుణ్యాలను పెంపొందించడం.

SCERT TELANGANA

- తరగతి గదిలోని వైవిధ్యాలను అవగాహనచేసుకోవడం.
- కులం, మతం, లింగం మొదలైన వాటితో సంబంధం లేకుండా వారికి (Interact) సంబంధించిన వారందరిపట్ల ప్రశంస మరియు గౌరవాన్ని పెంపొందించుకోవడం.
- జట్టు సభ్యునిగా జట్టు స్ఫూర్తిని, సమస్య పరిష్కారం మరియు నిర్ణయం తీసుకునే నైపుణ్యాలను పెంపొందించడం.
- సంఘర్షణ కలిగించే పరిస్థితులను మరియు వ్యక్తులను గుర్తించడం.
- స్వతంత్రంగా పనిచేసే సామర్థ్యంతోపాటు జట్టు సభ్యునిగా సహకారాన్ని సౌజన్యాన్ని అందించడం.
- సమయాన్ని సద్వినియోగం చేయడం గురించి నేర్చుకోవడం (వారి విద్యానైపుణ్యాలను మెరుగుపరచడం కోసం)
- మనది అనే భావనలను అభివృద్ధి చేయడం, ప్రశంసించడం మరియు అంగీకరించడం.
- విద్యా విషయాల ఎంపిక, సమర్థత, ఆత్మవిశ్వాసాలకు చెందిన అనుభూతుల భావప్రసారం, విద్యాలక్ష్యాలను నిర్ధారించడం.

ప్రాథమికోన్నత దశలోని విద్యార్థుల అవగాహనలకు అనుగుణంగా ఉపాధ్యాయులు సౌకర్యకర్తలుగా సహాయసహకారం అందించడం కింది విధంగా ఉంటుంది.

- అధ్యయన నైపుణ్యాల ద్వారా విద్యావిషయకాల్లో విజయాన్ని పొందటం.
- తగినన్ని అభ్యసనా కృత్యాలు, సాధనాలు, పద్ధతుల గురించి నేర్చుకోవడం.
- పరికల్పన ప్రశ్నలను లేవనెత్తడం మరియు సమాధానాల కొరకు ప్రోత్సహించడం.
- తమ ఆలోచన మరియు భావనలను స్పష్టతతో వ్యక్తపరచడాన్ని నేర్చుకోవడం.
- తమలోని శారీరక మార్పులను సాధారణమైనదిగా అంగీకరించే సామర్థ్యం.
- తమలో మరియు తోటివారిలోని శారీరక పెరుగుదలలోని తేడాలను అర్థం చేసుకోవటం మరియు అంగీకరించటం.
- తోటివారితో స్నేహాన్ని కలిగిఉండడం.
- సాంప్రదాయంగా మూసపద్ధతిగా వస్తున్న లింగపాత్రను అర్థంచేసుకోవడం.
- విభిన్న సామాజిక పరిసరాలలో (పాఠశాల, హోమ్, ట్యూషన్, తరగతి మొదలైనవి) స్నేహితులను సంపాదించడం.
- తన సహచరులు, స్నేహితులతో సంబంధీకుడనే భావన, ప్రశంస, అంగీకారములను పెంపొందించుకొనడం.
- స్వతంత్ర జ్ఞానావగాహన, భావోద్వేగాలను పెంపొందించుకొనుట ముఖ్యంగా తమ మరియు ఇతరుల భావాల గురించి అవగాహన.

## పాఠశాల మరియు తరగతి గదిలో ఆరోగ్యకర వాతావరణానికి అవసరమైన లక్షణాలు, నైపుణ్యాలు :

పాఠశాల, తరగతి గదిలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి కొన్ని లక్షణాలు మరియు నైపుణ్యాలు అవసరం. అటువంటి వాతావరణాన్ని సృష్టించడానికి విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించడానికి ఉపాధ్యాయులు అభివృద్ధి చేయాల్సిన కొన్ని లక్షణాలు మరియు నైపుణ్యాలు కింద ఉన్నాయి.

### సున్నితత్వం మరియు సంరక్షణ :

సున్నితంగా ఉండటం మరియు ఒకరిపట్ల ఒకరు శ్రద్ధవహించడం అనేది ఒకదానికొకటి వ్యక్తుల మధ్య అంతర్గత సంబంధాలు నిర్మించడానికి, నిర్వహించడానికి మరియు మెరుగుపరచడానికి అవసరమైన ప్రాథమిక లక్షణాలలో ఒకటి బోధనలో అభ్యసనా వాతావరణంలో ఉపాధ్యాయ - విద్యార్థి, విద్యార్థి-విద్యార్థి, ఉపాధ్యాయ-ఉపాధ్యాయుల మధ్య బంధాన్ని పెంపొందించడంలో మరియు బలోపేతం చేయడంలో కూడా ఈ లక్షణాలు కీలకపాత్ర పోషిస్తాయి.

తరగతి గదిలో సున్నితత్వం మరియు పరస్పర శ్రద్ధను శబ్ద (verbal) మరియు అశాబ్దిక (Non-verbal) ప్రవర్తన ద్వారా వ్యక్తీకరించినపుడు ఉపాధ్యాయులు విద్యార్థులతోను, విద్యార్థులు ఉపాధ్యాయులతో మరియు తోటి విద్యార్థులతో ఏ తీర్పులు, మూల్యాంకనాల అవసరం లేకుండానే తమ తమ బలాలను బలహీనతలను అర్థం చేసుకోవటానికి మరియు బలహీనతలను అధిగమించడానికి సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. తద్వారా మానసికంగా సురక్షితమైన మరియు అనుకూలమైన వాతావరణానికి దారితీస్తుంది.

లింగ, సంస్కృతి, వైకల్యం లేదా సాంఘిక వెనకబాటుతనం, మానవ హక్కులు వంటి సున్నితమైన అంశాల గురించి తమ వైఖరి ఏమిటి అనే అవగాహన కలిగి ఉండటం అనేది సున్నితత్వంలో భాగం. ఈ భావన అందరినీ ప్రోత్సహిస్తుంది. ఇది ఒకరి చర్యలను (ఆలోచన, భావన మరియు ప్రవర్తనలో) గుర్తించడానికి సహాయపడుతుంది. వారి విద్యార్థుల బలాలు, బలహీనతలు, ప్రత్యేక లక్షణాలు మొదలైన వాటిని నిష్పాక్షికంగా తెలుసుకోవడంలో, అర్థం చేసుకోవడంలో మరియు మదింపు చేయడంలో ఉపాధ్యాయులకు సున్నితత్వం సహాయపడుతుంది.

సున్నితమైన మరియు శ్రద్ధగల వ్యక్తిగా ఉండటానికి తమస్వంత మరియు ఇతరుల వ్యక్తీకరణలకు శబ్ద మరియు అశాబ్దిక వ్యక్తీకరణల మంచి పరిశీలకుడిగా ఉండాలి. వాటి ద్వారా భావాలు మరియు ఆలోచనలు, ఎటువంటి పక్షపాతం లేకుండా తమను మరియు ఇతరులను అంగీకరించే సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. తమ వనరులను (భౌతిక, జ్ఞానావగాహన మొదలైనవి) గౌరవంగా పంచుకునే సామర్థ్యంతోపాటు ఇతరుల వనరులమీద గౌరవాన్ని చూపాలి. సున్నితంగా మరియు శ్రద్ధగా ఉండటానికి సహనంగా ఉండటం మరియు ఇతరులతో దానిని వ్యక్తపచటం కూడా అవసరం.

### వైవిధ్యంపట్ల ఉపాధ్యాయుల్లో సున్నితత్వాన్ని పెంపొందించుటకు ఒక జట్టు కృత్యం :

మీ తరగతిలో 4-5 మంది విద్యార్థులు ఉన్నారు. వారికి ఇంట్లో చదువుకోవడానికి మరియు ఇంటిపని చేయడానికి ఇంటి వద్ద తగినంత సమయం ఉండదు. ఎందుకంటే ఇంటివద్ద వారి తల్లిదండ్రులకు పనిలో సహాయం చేయాల్సి ఉంటుంది. అలాగే తరగతిలో బోధిస్తున్న వాటిని అర్థం చేసుకోవడంలో ఇబ్బంది ఉన్న విద్యార్థులు కొంత మంది ఉన్నారు. వీరు బోధనాభ్యసన సమయంలో తరుచుగా నిశ్శబ్దంగా ఉంటారు. మూడేళ్ళ క్రితం పాఠశాల మానివేసిన తర్వాత మళ్ళీ చేరిన విద్యార్థులు కూడా ఇద్దరు ముగ్గురు ఉన్నారు. వారు తరగతిలో జరిగే కార్యక్రమాలపట్ల శ్రద్ధ చూపరు. అంతేకాక ఇతరులను కూడా శ్రద్ధ చూపించనివ్వరు.

SCERT TELANGANA

సమర్థవంతమైన సౌకర్యకర్తలుగా మీకున్న సున్నితత్వాన్ని, సంరక్షణభావాన్ని ఎలా ప్రదర్శిస్తారు?

- అభ్యసనను సులభతరం చేయడం
- వారిని అంగీకరించినట్లు, ప్రోత్సహించినట్లు మరియు ప్రేరేపించినట్లు చేయుట.

**విద్యార్థుల్లో సున్నితత్వం మరియు సంరక్షణను పెంపొందించే కృత్యం**

**మనలో సాధారణంగా ఉండేవి ఏవి? (What do we have in Common?)**

- మీ తరగతి మొత్తాన్ని వృత్తాకారంలో నిలబెట్టి 1 నుండి 5 లెక్కించండి.
- అన్ని '1' లు ఒక జట్టు, అదే విధంగా అన్నీ 2, 3, 4 లు మరియు 5లు ప్రత్యేక జట్లుగా చెయ్యాలి.
- ప్రతి జట్టులోని సభ్యులు చర్చించుకోవడానికి 4-5 నిముషాలు సమయం ఇవ్వాలి. వారిలో ఉన్న ఐదు సామాన్య లక్షణాలు / విషయాలను గుర్తించాలి. ఈ సామాన్య విషయాలు వారి తరగతి / పాఠశాలకు సంబంధించినవి కావు.
- సమయం ముగిసిన తర్వాత ప్రతి జట్టులోని సభ్యులు వారిలో సామాన్యమైన ఐదు విషయాలను పంచుకుంటారు. మరియు వారిని వారు పరిచయం చేసుకుంటారు.
- కొత్తగా ఏర్పడిన సమూహాలు రోజంతా కలిసి కూర్చొని ఆ రోజు పాఠశాలలో వారు చేపట్టే అన్ని కార్యకలాపాలలో ఒకరికొకరు సహకరించుకొనేలా మీరు సూచనలు ఇవ్వచ్చు.

## విశ్వసనీయత :

ఉపాధ్యాయుడు - విద్యార్థి సంబంధం విద్యార్థులకు తరగతి మరియు పాఠశాలలోనేకాక పరిమితం కాకుండా వ్యక్తిగా కూడా మంచి అనుభూతిని కలిగించేలా ఉండడం ముఖ్యం. విద్యార్థులు తమను ఉపాధ్యాయులు నిజాయితీగా గౌరవిస్తారని మరియు ఇష్టపడుతున్నారని గ్రహించినప్పుడు, వారి శ్రేయస్సు గురించి, వారి పనితీరు గురించి మాత్రమే కాకుండా, వారి జీవితంలోని అన్ని ఇతర అంశాలపట్ల (ఇంట్లోగానీ, స్నేహితులతోగానీ మొదలైనవి) ఉపాధ్యాయులు శ్రద్ధ వహిస్తున్నారని తెలిస్తే ఉత్సాహభరితంగా తరగతిలో శ్రద్ధపెట్టడానికి ప్రయత్నిస్తారు. ఈ విధంగా ఉపాధ్యాయులు తమ విద్యార్థుల విశ్వసనీయత యొక్క నాణ్యతను దర్శింపజేస్తూ ఉంటారు. వారి స్వీయ సంబంధాలలో కూడా అదే విశ్వసనీయత నింపడం మరియు ప్రదర్శించడం నేర్చుకుంటారు.

విశ్వసనీయంగా ఉండటం అనేది తమకు మరియు ఇతరులకు సంబంధించిన భావాలు మరియు ఆలోచనల పట్ల నిజాయితీగా నిబద్ధతగా ఉండగల సామర్థ్యం మీద ఆధారపడి ఉంటుంది. దీనికి తమ భావాలను మరియు ఆలోచనలను వ్యక్తీకరించడంలో నిర్మొహమాటంగా మరియు స్పష్టంగా ఉండగల సామర్థ్యం, ఇతరులను అగౌరవపరచకుండా అభిప్రాయాన్ని వ్యక్తం చేయగల సామర్థ్యం అవసరం. తరగతి గదిలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తమ విశ్వసనీయతను మరియు నిజాయితీని నిబద్ధతతో స్పష్టంగా మరియు సూటిగా చెప్పడం ద్వారా ఒకరి పట్ల మరొకరికిగల శ్రద్ధాసక్తులను తెలియచేస్తాయి. అంతేకాక ఒకరి శక్తి సామర్థ్యాలపై మరొకరికి నమ్మకం కలిగిస్తాయి. ఇవి ఉపాధ్యాయుడు మరియు విద్యార్థుల మధ్య బంధాన్ని పెంచుతాయి, బలోపేతం చేస్తాయి. ఇది పనిపట్ల మరింత శ్రద్ధ వహించడానికి మరియు ఉత్సాహంతో కలిసి పనిచేయడానికి వారిని ప్రేరేపిస్తుంది.

సమర్థవంతమైన సౌకర్యకర్తలుగా ఉపాధ్యాయులు వారి విద్యార్థుల సామర్థ్యాలపై వారికిగల నిజమైన ఆసక్తి, మరియు నమ్మకాన్ని తెలియజేయాలి. దీనికోసం, విద్యార్థులపట్ల వారి ఆలోచనలు, భావాలు, చర్యల గురించి అవగాహన కలిగి ఉండాలి. వారి ప్రత్యేకతలను గౌరవించాలి.

ఉపాధ్యాయులు తమ మాటలు, చర్యలు మరియు భావాలలో స్థిరత్వం ప్రదర్శించడం ద్వారా విద్యార్థి పట్ల వారికి గల ఆసక్తి తెలుపగలుగుతారు. ఉదాహరణకు మీరు ఒక విద్యార్థి చెప్పిన దానిని వింటున్నారని చెప్పాలనుకుంటే అప్పుడు మీ భంగిమ (ముందుకు సాగడం) మరియు ఆసక్తి గల ముఖ కవళికలు, కళ్ళల్లో కళ్ళుపెట్టి చూడటం మొదలైన వాటివల్ల విద్యార్థికి మీరు వింటున్నట్లు నమ్మకాన్ని కలిగిస్తాయి. ఉపాధ్యాయులు వారి విద్యార్థుల పట్ల నిజమైన ఆసక్తి కలిగి ఉన్నారని మరియు వారితో ఉన్నారనీ మాటల్లో మాత్రమే కాకుండా, అశాబ్దిక ప్రవర్తన (non-verbal behaviour) ద్వారా కూడా వారి నిజాయితీని తెలియజేయాలి.

విద్యార్థులతో పరస్పర చర్యలలో నిజమైన సత్సంబంధాన్ని మరియు ఆసక్తిని తెలియజేసే కొన్ని మార్గాలు:

- పాఠశాల / తరగతి గదిలోకి ప్రవేశించేటప్పుడు విద్యార్థులను ప్రేమగా చిరునవ్వుతో పలకరించడం.
- వారిని పేర్లతోనే పిలవటం (అది పాఠశాలలోనైనా, పాఠశాల బయట ఉన్నా)
- ఈ రోజు మీకు ఎలా అనిపిస్తుంది? ఈ రోజు ఎలా గడుస్తోంది? మొదలైన వాటిని అడగడం మరియు వారు చెప్పే సమాధానాలను జాగ్రత్తగా వినడం. ఇది ప్రత్యేకంగా మొహమాటపడే విద్యార్థులకు ఏదీ త్వరగా వ్యక్తపరచని విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.
- విద్యార్థులపై దృష్టిపెట్టి మరియు వారి ఉనికిని గుర్తించుట, వారి నిశ్శబ్ద ప్రయత్నాలను (silent efforts) అభినందించుట.
- మీ విద్యార్థుల గురించి మరింత తెలుసుకోవడానికి వైయక్తికంగా వారి గురించి తెలుసుకోవడంలో మీ నిజమైన ఆసక్తిని కూడా తెలియజేయటంకోసం.

**కొన్ని ఆదర్శ ప్రశ్నలు Some Ideal Questions:**

- మీకు ఖాళీ సమయం ఉన్నప్పుడు ఏమి చేస్తారు?
- మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోవాలని చెబితే మీ గురించి మీరు ఏమి చెబుతారు?
- ఏపని మీకు అత్యంత ఆనందకరమైనది?
- మీరు పెద్దయ్యాక ఏం చేయాలనుకుంటున్నారు?

మీరు తరగతిలో 'ప్రదర్శనా బోర్డు' ను ఉంచవచ్చు. ఇక్కడ ప్రతివారం వేర్వేరు విద్యార్థులు (స్వచ్ఛందంగా లేదా తరగతి గది నిర్ణయిస్తుంది). తమ ఉపాధ్యాయులు మరియు తోటివారితో తమ గురించి తాము వ్యక్తీకరించదలుచుకున్న అంశాన్ని ఏదో ఒక దాన్ని ఉంచుతారు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఎవరైనా కవితలు రాయడానికి ఇష్టపడితే ఇటీవల రాసిన అలాంటి కవితలు, పద్యాలు పాఠశాలలో లేదా ఇంట్లో, కొంత సంతోషకరమైన క్షణాలను గూర్చి విద్యార్థికి ఇంట్లో జరిగిన ఆనందకరమైన సంఘటనలు / విషయాలు అలాంటి వాటి గురించి రాసి ప్రదర్శనాబోర్డులో ఉంచాలి. అది ఏదైనా కావచ్చు. అది ఒక నిర్దిష్ట విద్యార్థి గురించి తరగతి అంతటికి తెలియజేయటమే దాని లక్ష్యం.



SCERT TELANGANA

- ఇతర ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాలలో విద్యార్థుల శక్తిసామర్థ్యాల గురించి ఒకరితో ఒకరు పంచుకోవడం.
- తల్లిదండ్రుల – ఉపాధ్యాయ సమావేశాల సమయంలో దాంతోపాటు వారి ప్రవర్తన మెరుగుపడవలసిన విషయాల గురించి తల్లిదండ్రులకు సకారాత్మకంగా చెప్పాలి. తోటివారితో మరియు పాఠశాలలోని ప్రతి ఒక్కరితో (బోధనేతర సిబ్బందితో సహా) వారి ప్రవర్తనను చర్చించాలి.

**చర్చనీయాంశం (Discussion Point)**

చర్చలో పాల్గొనే వారిని జట్లుగా విభజించి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులుగా పాత్రపోషణ చేయమనాలి. వీరు జట్లలో వారి భావాల గురించి చర్చించుకోవటానికి 5 ని॥ సమయం ఇవ్వాలి. ఇతరులతో వాటి భావాలు పంచుకుని, చర్చించడానికి 2 ని॥ సమయం ఇవ్వాలి.

**విద్యార్థులు ఒకరినొకరు గౌరవించుకోవడం, నిజమైన ఆసక్తి ప్రదర్శించడం గురించి సున్నితత్వాన్ని పెంపొందించే కృత్యం :**

- తరగతిని నాలుగు గ్రూపులుగా చేయండి. (లింగ, సామాజిక, సాంస్కృతిక నేపథ్యాలు, సామర్థ్యాలు మొదలైన వాటితో సంబంధం లేకుండా)
- రెండు గ్రూపులకు (గ్రూప్ ఎ మరియు బి) ఒక కృత్యాన్ని ఇవ్వాలి. ఈ కృత్యానికి జట్టుపని అవసరమయ్యే పాఠాన్ని ఎంచుకోవచ్చు. మిగిలిన రెండు గ్రూపులలో (అనగా సి మరియు డి) గ్రూప్ 'బి' కు మద్దతు ఇవ్వడానికి ఒక గ్రూపును కేటాయించాలి. తద్వారా వారు పనిని పూర్తి చేయగల్గుతారు. గ్రూప్ 'బి' ఏమి చేస్తుందో గమనించడానికి మరియు సమాలోచన అందించడానికి (అది కూడా వారు కోరుకుంటే) 'డి' గ్రూపును కేటాయిస్తారు. కాని 'డి' గ్రూపు వారు వారికి ఇచ్చిన పనిని పూర్తిచేయడానికి ప్రత్యక్ష మద్దతు ఇవ్వరు.
- ఇచ్చిన పని ముగిసిన తర్వాత గ్రూపు 'ఎ' మరియు 'బి' ఈ కింది అంశాల గురించి వారి భావాలను పంచుకుంటాయి.
- కృత్యం చేపట్టడంలో 'ఇతర' సమూహాలైన సి, డి గ్రూపులలో
- వారికి సహాయపడిన లక్షణాలు మరియు సహాయపడని లక్షణాల జాబితా తయారుచేస్తారు.
- గ్రూప్ 'సి' మరియు 'డి' లు కూడా తమకు కేటాయించిన పాత్రలను ప్రదర్శించినప్పుడు వారి భావాలను మరియు పరిశీలనలను పంచుకుంటారు.
- పరస్పర ఆధారిత గుణం యొక్క ప్రాముఖ్యతపై జట్టు చర్చ (group discussion) ను ప్రోత్సహించండి.
- విద్యార్థులు ఇల్లు, పాఠశాల మరియు ఇతర చోట్ల ఈ లక్షణాల ప్రదర్శన జరిగే పరస్పర సహచర్యల జాబితా తయారుచేస్తారు.

**స్వీయ మరియు ఇతరులపట్ల సానుకూల దృక్పథం :**

ఉపాధ్యాయులు ఆశావాదులుగా ఉండటం మరియు తమలో మరియు విద్యార్థుల్లో సానుకూల వైఖరిని పెంపొందించడం చాలా ముఖ్యం. వారు విద్యార్థులకు ఆదర్శవంతులుగా ఉండటం ద్వారా వారి సానుకూల



SCERT TELANGANA

వైఖరులు విద్యార్థులలో కూడా అదే వైఖరులను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఉపాధ్యాయులు, విద్యార్థుల పట్ల మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు, సహచరులు మరియు పాఠశాల వాతావరణంలో పనిచేసే ఇతర వ్యక్తుల పట్ల కూడా శ్రద్ధాసక్తులు మరియు గౌరవం తగినంతగా ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. తాము ధృడంగా ఉండడమేకాక తమ విద్యార్థులకు ఆ లక్షణాన్ని చూపించాలి. విద్యార్థులు ఎదిగే క్రమంలో అభ్యాసకుడిగాను మరియు వ్యక్తిగత సంబంధాలలో అనేక అడ్డంకులను ఎదుర్కొంటారు. తనలో మరియు ఇతరులలో మంచిని చూడటం, చొరవ తీసుకోవడం – మరియు ఇతరులను నడిపించడం, సహకరించడం, క్రీడాస్ఫూర్తి కలిగిఉండటం మొదలైనవి. స్వయం మరియు ఇతరుల పట్ల ఒకరి సానుకూల వైఖరిని వృద్ధి చేసే కొన్ని లక్షణాలు.

**ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తమలో మరియు ఇతరులతో మంచిని చూడటానికి కృత్యం.**

కింది జాబితాలో మీ యొక్క మరియు XYZ యొక్క బలాలు మరియు సానుకూల లక్షణాలు గురించి రాయండి.

ఈ రోజు నేను ___________

ఈ రోజు XYZ ___________

ఉదాహరణకు :

- ఈ రోజు నేను “సహాయకారిగా” ఉన్నానని భావిస్తున్నాను.
- ఈ రోజు నేను సహనంగా ఉన్నాను.
- ఈ రోజు నేను ఉత్సుకతతో ఉన్నాను.
- ఈ రోజు XYZ నమ్మదగినదిగా భావిస్తున్నాను.
- ఈ రోజు XYZ స్నేహపూర్వకంగా ఉన్నారు.
- ఈ రోజు XYZ ఫుట్‌బాల్ ఆడిన తర్వాత ఉత్సాహంగా ఉన్నారు.

**గమనిక :**

- ప్రతి వ్యక్తి వారి స్వంత ‘నేను’ జాబితాను కలిగి ఉండవచ్చు. దీనిని వారు తమ గురించి కొత్త గుణాన్ని కనుగొన్నప్పుడు అది జోడిస్తూ కొనసాగించవచ్చు.
- ప్రతి వ్యక్తి వారి XYZ జాబితాను కూడా కలిగి ఉండవచ్చు. వాటికి XYZ గురించి సానుకూల లక్షణాలను గ్రహించినప్పుడల్లా దానికి జతపరుచవచ్చు.
- విద్యార్థులు తమ జాబితాలో ఏదైనా ప్రతికూల భావోద్వేగాలు ఉంటే వాటిపై దృష్టిఉంచేలా ప్రోత్సహించాలి. (కలత / బాధ/ విచారం / ఆందోళన మొదలైనవి) అలాఏ వారికి XYZ పట్ల ఏదైనా ప్రతికూల భావన కలిగితే XYZ జాబితాలో ఆ విషయాలపై దృష్టి పెట్టాలి.
- ఏవైన ప్రతికూల భావోద్వేగాలను అనుభవించినప్పుడల్లా వారి ‘నేను’ జాబితాను చూసేందుకే విద్యార్థులను ప్రోత్సహించండి.

SCERT TELANGANA

కరదీపిక
2

**నాయకత్వ లక్షణాలను గుర్తించడానికి మరియు అభినందించడానికి ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు కృత్యం :**

జట్లుల్లో చర్చ నిర్వహించడం :

- మీ దృష్టిలో మీ జట్టు లేదా తరగతిలో నాయకుడు ఎవరు?
- ఆ వ్యక్తి గురించి ఆలోచించండి. మరియు మీ దృష్టిలో ఆ వ్యక్తి ఎందుకు నాయకుడో పేర్కొంటూ ఆ వ్యక్తిని వివరించే కొన్ని పదాలను రాయండి.
- మీరు నాయకులని పరిగణించే (ఉదా : మీ చుట్టుప్రక్కల కుటుంబ సభ్యులు, పొరుగువారు) మరో ముగ్గురు వ్యక్తుల గురించి ఆలోచించండి మరియు వారి యొక్క లక్షణాలను వివరించే కొన్ని పదాలను రాయండి.
- జట్టు లేదా తరగతి నాయకుడికి ఉండాల్సిన అన్ని లక్షణాల జాబితాను రూపొందించండి.
- మీ పరిశీలనలను మీ సహచరులతో చర్చించండి.

**ఉపాధ్యాయులు, విద్యార్థులు "సహకారాన్ని" ప్రశంసించే కృత్యం :**

- మీ తరగతి నుండి 10 మంది సభ్యులను ఎంచుకోండి.
- ఉపాధ్యాయులందరూ, ఒక జట్టుగా వారి తరగతిలోని విద్యార్థులను ప్రేరేపించడానికి పై పేర్కొన్న అంశం 'సహకారం' గురించి పోస్టర్‌ను తయారుచేయాలి.
- విద్యార్థులందరూ "నీటిని ఆదా చేయడం" అనే అంశం గురించి ఒక పోస్టర్‌ను సిద్ధం చేయాల్సి ఉంటుంది.
- ఇచ్చిన కృత్యాన్ని విద్యార్థులందరూ ప్రణాళికాబద్ధంగా పూర్తి స్వేచ్ఛతో చేసేలా చూడాలి.
- తరగతిలోని ఇతర సభ్యులు బృందం పనితీరును గమనిస్తారు.
- కృత్యం పూర్తయిన తరువాత బృందంలో పనిచేసిన వారి అనుభవాన్ని జట్టులో పనిచేసేటప్పుడు పొందిన అనుభూతులను పంచుకోవాలని జట్టు సభ్యులను అడగండి. వారు సహకారం మరియు పోటీ యొక్క ప్రయోజనాల గురించి పంచుకుంటారు.

గమనిక :

విద్యార్థులకోసం : ఈ కృత్యాన్ని సబ్జక్టు ఉపాధ్యాయులు కూడా చేయవచ్చు. పాఠ్యపుస్తకం నుండి ఎంపికచేసుకున్న కృత్యాన్ని కూడా జట్లలో చేయవచ్చు.

ఉదా : విద్యార్థులకు వేర్వేరు ఆకృతులను బోధించేటప్పుడు, ఉపాధ్యాయుడు 4–5 మంది సభ్యుల జట్లను ఏర్పాటుచేసి, తరగతి గది వెలుపలి ఆకారాలను గుర్తించే పనిని ప్రతి జట్టుకు కేటాయించవచ్చు (గణితం, క్లాస్ 1)

**ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు జట్టు స్ఫూర్తి, సహకారాన్ని ప్రశంసించే కృత్యం :**

- కృత్యంలో పాల్గొన్న వారందరికీ కాగితాన్ని పంపిణీ చేయండి. కాగితంపై వారి మనసుకు నచ్చిన బొమ్మలు గీయమనండి.

- బొమ్మలు గీసిన కాగితాన్ని తమ ప్రక్కన ఉన్న వ్యక్తికి ఇవ్వాలి. ఆ ప్రక్క వ్యక్తి దానిపై ఏదైనా గీసి, తన తరువాతి వ్యక్తికి అందిస్తాడు.
- ఈ విధంగా పాల్గొనేవారు 5 నుండి 7 నిమిషాలపాటు పేపర్‌లపై గీసి పక్కవారికి అందించడం కొనసాగిస్తారు.
- పాల్గొనేవారిని ఆ పేపర్లను జట్టు మధ్యలో ఉంచమని కోరండి.
- సౌకర్యకర్త ఆ కాగితాలన్నీ కలగాపులంగాచేసి జట్టు మధ్యన ఉంచి పాల్గొన్న వారిని మొదట వారు గీచిన పేపర్‌ను గుర్తించమని కోరతారు.
- పాల్గొనువారు గుర్తించిన తర్వాత, సౌకర్యకర్త వారిని ఈ విధంగా ప్రశ్నిస్తారు.
- మీ కాగితాన్ని ఎలా గుర్తించారు?
- ఇప్పుడు మీరు కాగితం వైపు చూస్తున్నప్పుడు మీ అనుభూతి ఏమిటి?
- కాగితంపై బొమ్మ గీయడంలో మీ పాత్ర ఏమిటి?

ఈ కృత్యంలో పాల్గొనేవారికి జట్టు స్ఫూర్తి / సహకారం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. ఎందుకంటే పాల్గొన్న ప్రతి సభ్యుడు – కాగితంపై గీయడంలో వారి స్వంత మార్గాలలో సహకరించారు. అందువల్ల డ్రాయింగ్ ఏ ఒక వ్యక్తికి స్వంతం కాదు, అది ప్రతి ఒక్కరి సహకారం యొక్క ఫలితం.

**గమనిక :** కృత్యం చివరలో ఉపాధ్యాయులను ఈ కింది వాటిని అడగవచ్చు.

1. ఈ కృత్యం నుండి మీరు ఏమి నేర్చుకున్నారు?
2. మీ రోజువారి కార్యకలాపాలలో ఈ అనుభవాన్ని మీరు ఎలా ఉపయోగిస్తారు?

కృత్యం చివరలో విద్యార్థులను ఈ కింది విధంగా అడగవచ్చు.

1. మీరు ఈ కృత్యం ద్వారా ఏమి నేర్చుకున్నారు?
2. మీరు ఈ కృత్యం ద్వారా నేర్చుకున్న అభ్యసనాన్ని ఉపయోగించుకోవడానికి ఇంట్లో మరియు పాఠశాలలో కొన్ని పరిస్థితులను గుర్తించండి.

## "క్రీడాస్ఫూర్తి"ని ప్రశంసించడానికి ప్రాథమికోన్నత స్థాయిలో విద్యార్థుల కృత్యం :

"మంచి క్రీడాస్ఫూర్తి"ని ప్రదర్శించక చిరాకు పడుతూ, వ్యక్తిగత వైఫల్యానికి చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరినీ నిందించే మీ పొరుగున ఉన్న ఒక క్రీడాకారుడిని గుర్తించండి.

- అతనితో మాట్లాడండి. ఇలా ప్రవర్తించుటకు గల కారణాలను అడిగి తెలుసుకోండి.
- మీలో / మీ కుటుంబ సభ్యులలో/ పాఠశాల సహచరుడిలో ఇటువంటి ప్రవర్తన ఉందా?
- తరగతిలో మీ పరిశీలనలను పంచుకోండి (ఒక వ్యాసం / స్కెచ్/రోల్‌ప్లే మొదలైన వాటి ద్వారా పంచుకోవచ్చు)

SCERT TELANGANA

## సమర్థవంతమైన వ్యక్తీకరణ నైపుణ్యాలు :

ఒక ఉపాధ్యాయుని వ్యక్తీకరణ నైపుణ్యాలు (మాట్లాడడం, రాయడంతో పాటు, అశాబ్దిక, ఊహించడం, ఆలోచనలను కార్యనిర్వాహకం చేసుకోగలిగి, ఇతరులు అర్థం చేసుకోగలిగే విధంగా ఉంటే, మరియు వారి సంజ్ఞలు మరియు ముఖకవళికలు, శరీరభాష మొదలైనవి) బాగున్నట్లయితే, ఉపాధ్యాయుడు తన ఆలోచనలను మరింత అర్థవంతంగా మరియు ఆసక్తికరమైన పద్ధతిలో చెప్పవచ్చు.

మంచి వ్యక్తీకరణ అంటే, వ్యక్తపరచిన దానిలో ఎక్కువ భాగం ఎదుటివారు అర్థంచేసుకున్నారో లేదో తెలుసుకోవడం కాబట్టి, ఉపాధ్యాయుడు సమర్థవంతంగా వ్యక్తీకరణ చేసినప్పుడు మరియు ఆ విధంగా చేయలేక పోయినప్పుడు తమను తాము పరిశీలించుకోవాలి. వారు తమ విద్యార్థుల విషయంలో కూడా అదే చేయాలి. మరియు వ్యక్తీకరణలో వారి స్వీయ నైపుణ్యాలను గుర్తించడానికి విద్యార్థులను ప్రేరేపించాలి. ఒక ఉపాధ్యాయుడు తాను చెప్పేది విద్యార్థులందరికి అర్థమయ్యేలాగ చూడాలి (వారి విభిన్న అవసరాలు మరియు నేపథ్యాలతో నిమిత్తం లేకుండా). వ్యక్తీకరణలో అసైన్‌మెంట్‌లు ఏమిటో మరియు వాటిలో నుండి అంచనాలు ఏమిటో వివరించడం కూడా ఉంటుంది. విద్యార్థులు, ఆశించిన వాటిని పూర్తిగా అర్థంచేసుకున్నప్పుడు, వాటిని నిర్వహించడం మరియు పంపిణీ చేయడం చాలా సులభం.

సమర్థవంతమైన వ్యక్తీకరణ నైపుణ్యాలలో వ్యక్తీకరణ (శాబ్దిక శబ్ద మరియు అశాబ్దిక Verbal, Non-Verbal), సమర్థవంతమైన శ్రవణ మరియు ప్రతిస్పందన నైపుణ్యాలు ఉంటాయి. సమర్థవంతమైన ఉపాధ్యాయునిగా ఉండటానికి శ్రద్ధగల శ్రోతలు కావాలి. కాబట్టి ఆదర్శవంతమైన అభ్యసన వాతావరణంలో, ఉపాధ్యాయులు ప్రశ్నలను లేవనెత్తాలి. క్రియాశీలకంగా, జాగ్రత్తగా, సానుభూతితో అభ్యాసకులు చెప్పిన వాటిని విని, తదనుగుణంగా స్పందించాలి.

## వినడం మరియు ప్రతిస్పందించడం :

శ్రవణం అనేది అన్నిరకాలైన వ్యక్తీకరణలలో మరియు ముఖ్యంగా సంబంధాలను బలపర్చడానికి చాలా ముఖ్యమైనది. శ్రద్ధతో కూడిన శ్రవణ నైపుణ్యంకలవారు, సమర్థవంతమైన సహాయకుడిగా రూపొందుతారు. ఈ రకమైన శ్రవణంలో, ఉపాధ్యాయుడు విద్యార్థి యొక్క శాబ్దిక మరియు అశాబ్దిక వ్యక్తీకరణలు మరియు సరియైనరీతిలో స్పందిస్తారు.

వినడం అనేది సమాచారం అందుకున్నవారు ప్రతిస్పందించడానికి దారి తీస్తుంది. ప్రజలు సాధారణంగా తమ రోజువారీ జీవన సాహచర్యంలో ఐదు రకాల ప్రతిస్పందనలను ఎక్కువగా ఉపయోగిస్తారు.

వ్యక్తులు సాధారణంగా తమ దైనందిన వ్యవహారాలలో ఐదు రకాలైన ప్రతిస్పందినలను వినియోగిస్తారు.

**ఇవి EISPU** - మూల్యాంకనం, వివరణాత్మక, మద్ధతుదారితనం, విచారణ, అవగాహన ప్రతి ప్రతిస్పందన (Evaluation) (Interpretative) (Supportive) (Probing) (Understanding) ఒక నిర్దిష్టమైన ఉద్దేశ్యాన్ని తెలియజేస్తుంది. మొత్తంమీద దాపరికంలేని విధంగా ప్రతిస్పందిచేవారు స్పందించడం చాలా ముఖ్యం. ఇది విద్యార్థులలో భావాలు వెలుగు చూడటానికి, లక్ష్యాత్మక నిర్ణయాలు తీసుకోవడానికి, నమ్మకాన్ని పెంచే నిర్మాణాత్మక ప్రవర్తనా మార్పులకు అవకాశం కల్పిస్తుంది.

**SRG లు, ఉపాధ్యాయులు, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల కోసం ప్రతిస్పందన కృత్యం :**

1. వారు ఏమి చెబుతున్నారు అర్థం చేసుకోవడానికి మీరు వారు చెప్పిన దానిని పునరావృతం చేయమని తరచుగా అడుగుతున్నారా?
2. మీరు వారి శ్రద్ధ చూపేటప్పుడు, మీరు శారీరకంగా శ్రద్ధ వహిస్తున్నారో లేదో తనిఖీ చేసుకోండి. ఉదా: ముందుకు వంగడం, కళ్ళలో చూస్తూ మాట్లాడటం మొదలైనవి.
3. మీ శ్రవణంలో మిమ్మల్ని మీరు ఎక్కడ మెరుగుపర్చుకోవాలో గుర్తించండి.

**సహానుభూతి (EMPATHY) :**

సహానుభూతి (తాదాత్మ్యం) అనేది మరొక వ్యక్తి యొక్క భావాలను వారి యొక్క దృక్పథం నుండి అర్థం చేసుకునే సామర్థ్యం, అనగా మనం పక్క వారి స్థానంలో నుండి ఆలోచించడం.

విద్యార్థుల చిరాకు, కోపం, నిస్సహాయత, ఉదాసీనత, భయం మరియు ఇతర భావోద్వేగాలు, మీరు వారిపై సానుభూతి కనపర్చినప్పుడు మరింత స్పష్టంగా కనిపిస్తాయి. మీలోని ఈ నైపుణ్యం విద్యార్థులకు వారి సమస్యల పట్ల జాలిపడుతున్నట్లుగా కాక, వారి సమస్యలను గుర్తించగలిగారనే నమ్మకం కలిగేలా చేస్తుంది.

**SRG లు ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల కోసం**

**సహానుభూతిని అర్థం చేసుకొనుట గురించి (Understanding Empathy) కృత్యం :**

- పాల్గొనేవారిని ఒక వృత్తంలో నిలబడనీయండి.
- సభ్యులు అందరూ తాము ధరించిన పాదరక్షలను తొలగించి వారి పక్కన ఉంచమని చెప్పాలి.
- సౌకర్యకర్త చప్పట్లు కొడుతున్నంతసేపు వృత్తంలో తిరగాలని చెప్పాలి.
- చప్పట్లు ఆగగానే వారి ప్రక్కనే ఉన్న పాదరక్షలు ధరించవలెనని చెప్పండి.
- ధరించిన ఆ పాదరక్షలతో చప్పట్లు కొనసాగినంతసేపు వారు ఆ వృత్తంలో కదులుతూ ఉండాలి.
- వారు తమ యధాస్థానాలకు వచ్చినప్పుడు, ధరించిన పాదరక్షలను తొలగించకుండా అలానే కూర్చోమని చెప్పాలి.

కృత్యం ముగింపులో పాల్గొనేవారు ఒకరి పాదరక్షలు ఒకరు ధరించి నడవడం గురించి వారి అనుభవాన్ని పంచుకునేందుకు ప్రోత్సహించాలి.

**గమనిక :**

ఈ కృత్యంలో – పాల్గొనేవారికి సహానుభూతి (తాదాత్మ్యం) యొక్క నిజమైన అర్థం అవగతమవుతుంది మరియు మరొక వ్యక్తి దృక్పథాన్ని అర్థం చేసుకోవడానికి వారిని ప్రేరేపిస్తుంది.

SCERT TELANGANA

**SRG లు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఇతరులు / తమ భావాలను అర్థంచేసుకోవడానికి అవగాహన కలిగించే కృత్యం :**

- కొన్ని భావోద్వేగాలను గుర్తించండి. (ఉత్సాహం, ఆందోళన, సంరక్షణ మరియు ప్రేమ, కోపం, ఆనందం మొదలైనవి)
- ఈ భావోద్వేగాలను వారి ముఖ కవళికలు మరియు ఇతర అశాబ్దిక సంజ్ఞల ద్వారా వ్యక్తీకరించడానికి జట్టు / తరగతిని అడగండి.
- వారు ఇటీవలి కాలంలో ఈ వ్యకీకరణలు / సంజ్ఞలకు తమలోగాని చాలా దగ్గర సంబంధీకులలోగాని (కుటుంబ / పాఠశాలలో) గుర్తించారేమో తెలుసుకొని వాటిని గురించి ఆలోచించనీయండి.

## సహానుభూతి (తాదాత్మ్యం)తో సంబంధం ఉన్న నైపుణ్యాలు

### సావధానం యొక్క - శాబ్ధిక మరియు అశాబ్ధిక వ్యక్తీకరణ

సహానుభూతి అనేది ఒక వ్యక్తితో పూర్తిగా మమేకమవడం (శారీరక, మానసిక) ద్వారా ప్రారంభమవుతుంది. 'సావధాన' వ్యక్తీకరణ అయిన శాబ్ధిక, అశాబ్దికాల ద్వారా మీరు విద్యార్థులతో ఉన్నట్లు, అనుభూతిని పొందుతారు. వ్యక్తీకరణ చేయడం ద్వారా మీరు ఆమె / అతనితో ఉన్నట్లు అనుభూతిని పొందవచ్చు. తల ఊపడం తోపాటు, బాగుంది కానీ, ఓహో, సరే అనే పదాల వాడకం శాబ్దిక సావధానాన్ని సూచిస్తుంది. శబ్ద ఏకాగ్రత (వెర్బల్ అటెంటివ్‌నెస్) కలిగి ఉండుటవల్ల 'ఉపాధ్యాయులు' జాగ్రత్తగా వినగల స్థితిలో ఉంచి, మంచి సహాయకుడిగా, విద్యార్థులను బాగా అర్థం చేసుకుంటున్నారనే భావనను పెంచుతుంది.

మరోవైపు వ్యక్తీకరణలో అశాబ్దిక (ఆహార్యం ద్వారా) ప్రవర్తన ప్రముఖ పాత్రను కలిగిఉన్నది. కంఠధ్వనితో పాటు ముఖకవళికలు మరియు చేతి సంజ్ఞలు, ఏదైనా సందేశాన్ని వ్యక్తపరచడానికి ఉపయోగపకరమైన సాధనాలు.

**ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అశాబ్దిక సావధానాన్ని ప్రశంసించడానికి ప్రతిబింబించే కృత్యం**

- మీరు ఇతరులతో సంభాషించేటప్పుడు ఒక వారంపాటు మీ శరీర భంగిమ, ముఖ కవళికలు మరియు ధ్వని వంటి ప్రవర్తనలను గమనించండి.
- మీరు తరచుగా వినియోగించే అశాబ్దిక ప్రవర్తనల జాబితాను తయారుచేయండి.
- మీ అశాబ్దిక ప్రవర్తనల గురించి కుటుంబం, సహచరుల నుండి అభిప్రాయాన్ని సేకరించండి. (మీరు బాగా ఏమి చేస్తారు. మెరుగుదల దేనిలో అవసరం).
- మీ అశాబ్దిక ప్రవర్తనలలో మీరు ఎలా మెరుగుపడతారో రాసుకోండి, తద్వారా అవి ఇతరుల పట్ల మీ తాదాత్మ్యాన్ని ప్రతిబింబిస్తాయి.

### విద్యార్థుల అనుభవాలవలె సహానుభూతిని పొందడం :

విద్యార్థి సహానుభూతిలో కలిసిపోవడానికి, సరిపోవడానికి మరొక పద్ధతి ఏమిటంటే విద్యార్థులు తమ అనుభవాలను అనునయించుకోవడంలో లేదా అనుభవ వ్యక్తీకరణను అర్థంచేసుకొనుటకు ఉపాధ్యాయుడు పదాలను, గాత్రస్థాయిని, కంటి కదలికలను పరిశీలిస్తూ అదే విధంగా స్పందించడం ద్వారా విద్యార్థుల సహానుభూతి పొందవచ్చు.

SCERT TELANGANA

విద్యార్థి తరచూ ఉపయోగించే భాష మరియు వారు వాడే రకరకాలైన పదాలపై శ్రద్ధ చూపడం ద్వారా ఎలాంటి జ్ఞానేంద్రియం ఉపయోగిస్తున్నారో అర్థం చేసుకోవడం సులభమవుతుంది. ఉదా: "మీ ఉద్దేశ్యం నాకు తెలుసు." "ఇది తెలుపుతుంది" లేదా "ఇది స్పష్టంగా కనిపిస్తుంది" వంటి వ్యక్తీకరణలను తరచుగా ఉపయోగిస్తుంటే వ్యక్తి తన / ఆమె వ్యక్తీకరణలలో దృశ్యమాన పద్ధతిని (Visual Modality) ఉపయోగిస్తున్నట్లుగా ఇది సూచిస్తుంది.

**సహానుభూతి గురించి ఉపాధ్యాయులకు ప్రభావిత కృత్యం :**

మీ స్నేహితులు లేదా టి.వి. సీరియల్‌లో మీకు ఇష్టమైన పాత్ర ఇటీవల మీకు తెలిసిన ప్రతికూల లేదా బాధాకరమైన సంఘటనను (అనగా ప్రేమించిన వ్యక్తి మరణం లేదా స్నేహం విచ్ఛిన్నం అవడం) వంటివి అనుభవించి ఉంటే ఆ వ్యక్తి యొక్క స్థానంలో మీరు ఉండి ఆలోచించండి. ఆ వ్యక్తి యొక్క భావాల గురించి అనుభూతి చెందడానికి ప్రయత్నం చేయండి. ఈ పరిస్థితులలో ఆమె / అతని దృక్పథాన్ని (perspective) అర్థం చేసుకొనే ప్రయత్నం చేయండి. ఆ వ్యక్తి ఎలా భావిస్తున్నారో అర్థం చేసుకోవడానికి ఇది మీకు సహాయం చేస్తుంది.

**గమనిక:** ఈ కృత్యాన్ని తరగతి గదిలో చేపట్టవచ్చు. తద్వారా విద్యార్థులు వారు అనుభవించే వత్తిడులను అధిగమించడంలో ఉపాధ్యాయులు సహాయపడతారు.

**ప్రతిస్పందింపచేసే కృత్యం (KRPలు, ఉపాధ్యాయులు మరియు ప్రాథమికోన్నత స్థాయి విద్యార్థుల కోసం)**

మీలో ఉండి సాధన చేయాల్సిన అవసరం ఉందని భావించే నైపుణ్యాలను గుర్తించి పట్టికను పూరించండి మరియు మీరు అభివృద్ధి చేసుకోవాలనుకుంటున్న నైపుణ్యాలను పట్టికలో పూరించండి. జాగ్రత్తగా స్పందనలను పట్టికలో నమోదుచేయండి. మీ యొక్క యథాతథస్థితిని తెల్పండి కానీ మీరు ఊహించి సమాధానాలు ఇవ్వరాదు.

| నైపుణ్యాలు | ఇప్పటికే కలిగివున్న నైపుణ్యాలు | పెంపొందించుకోవాల్సిన నైపుణ్యాలు |
|---|---|---|
| • సున్నితత్వం | | |
| • ఇతరులను అంగీకరించగలగడం | | |
| • స్వీకరించడానికి (అనువుగా ఉండడం) | | |
| • నిజమైన ఆసక్తిని కనపర్చడం | | |
| • తాదాత్మ్యం | | |
| • స్వతంత్ర ఆలోచన | | |
| • చొరవ తీసుకోవడం | | |
| • మరీ ముక్కుసూటిగా ఉండకపోవడం | | |
| • తీర్పు ఇవ్వగలిగే నైపుణ్యం (beeing judgmental) | | |
| • జట్టు సభ్యునిగా సహకరించడం | | |
| • అడ్డంకులు / వైఫల్యాలను సానుకూల దృక్పథంతో ఎదుర్కోవడం | | |
| • ముందడుగు వేయడం | | |



SCERT TELANGANA

పైన పేర్కొన్న కృత్యం మీరు ఇప్పటికే కలిగిఉన్న నైపుణ్యాల గురించి అంతః పరిశీలనకు, మీరు ఇతరులను సమర్థవంతంగా అర్థం చేసుకోవడానికి మరియు వారితో ఉత్తమ సంబంధాలు ఏర్పరుచుకోవడానికి సహాయపడుతుంది.

## సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన పాఠశాల వాతావరణం గురించి విద్యార్థులకు సమాచారం :

మనం ప్రతిస్పందిద్దాం:

- సురక్షితమైన పాఠశాల అంటే ఏమిటి?
- విద్యార్థులందరి భౌతిక, సామాజిక మరియు భావోద్వేగ భద్రత ఉండేలా మీ పాఠశాలలో ఏ చర్యలు చేపట్టాలి?
- ఇందులో మీ పాత్ర (ఉపాధ్యాయుడిగా/ విద్యార్థిగా) ఏమిటి?

### చైల్డ్ హెల్ప్‌లైన్ (1098–24X7 పిల్లల కొరకు హెల్ప్‌లైన్) సేవలు

చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 అనేది బాధలలో ఉన్న పిల్లల కోసం జాతీయ స్థాయి నుండి ప్రతిరోజూ 24 గంటలు పనిచేసే (24×7 గంటల) టోల్‌ఫ్రీ అత్యవసర ఫోన్ సేవ. హెల్ప్‌లైన్ ప్రస్తుతం 412 ప్రాంతాలలో పనిచేస్తోంది. చైల్డ్ హెల్ప్‌లైన్‌కు ఏప్రిల్ 2016 నుండి మార్చి, 2017 వరకు 1.45 కోట్ల కాల్స్ వచ్చాయి. 2017 ఏప్రిల్ నుండి నవంబర్ వరకు 78 లక్షల కాల్స్ కాల్స్ వచ్చాయి. చైల్డ్ హెల్ప్‌లైన్ బాధలో ఉన్న పిల్లలకు టెలికౌన్సిలింగ్ ద్వారా లేదా భౌతికంగా / ప్రత్యక్షంగా సహాయం చేస్తుంది.

### లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (Protection of Children from Sexual Offences - POCSO)

POCSO e-box అనేది పిల్లలపై జరిగే లైంగిక నేరాలను సులభంగా మరియు ప్రత్యక్షంగా నివేదించడానికి మరియు POCSO చట్టం 2012 ప్రకారం నేరస్థులపై సకాలంలో చర్య తీసుకోవడానికి ఏర్పాటుచేసిన ఆన్‌లైన్ ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ. POCSO ఇ–బాక్స్ యొక్క లింక్ – http://www.ncpcr.gov.in/ user_complaints.php యూజర్ ఫిర్యాదులు 1661 POSCO చట్టం గురించి విద్యార్థులకు తెలుసుకోవటానికి http://www.ncpcr.gov.in/showfile.php?lang=1&level=1&sublined=1660&lid=1661 మరియు అవగాహన కల్పించడానికి ఉపాధ్యాయుల కోసం లింక్ http://www.ncper.gov.in/showfile.php?lang= 1 & level 1 sublinkid 1289&1ID-1514.

### 'వేధింపుల గురించి అవగాహన కల్పించడం' – విద్యార్థుల కొరకు కృత్యం :

ఈ కృత్యం విద్యార్థులు అవాంఛిత పరిస్థితులలో / అసౌకర్యంగా ఉన్నప్పుడు వారు నిశ్శబ్దంగా ఉండకుండ, బయటకు చెప్పడం యొక్క ఆవశ్యకతపట్ల అవగాహన పెంచడానికి సహాయపడుతుంది.

ఇచ్చిన రెండు పరిస్థితుల గురించి ఆలోచించమని విద్యార్థులను అడగండి (ఉపాధ్యాయులు వారి స్థానిక సందర్భాలకు తగ్గట్లుగా పరిస్థితులను సృష్టించవచ్చు) ఆ రహస్యాన్ని దాచమని విద్యార్థులతో చెప్పండి.

- మొదటి పరిస్థితి: నా తండ్రి / సోదరుడు నా పెద్ద అక్కకు ఏదైనా ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలియజేస్తాడు. దానిని ఆమె చాలాకాలంగా కోరుకుంటున్నది మరియు అది ఆమెను ఆశ్చర్యపరిచేది. కాని వారు నన్ను ఈ విషయాన్ని నాలోనే ఉంచాలని కోరుకుంటారు.
- రెండవ పరిస్థితి : పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ప్రతిరోజూ ఉదయం నా టిఫిన్ ఇవ్వమని నన్ను బలవంతం చేస్తాడు. మరియు నేను నా ఉపాధ్యాయులతో లేదా తల్లిదండ్రులకు దీని గురించి చెబితే హానిచేస్తానని బెదిరిస్తాడు.
- ఇచ్చిన రెండు పరిస్థితుల్లో దేనిని ఇతరులతో పంచుకుంటారో విద్యార్థులను రాయమని అడగండి. వారి జవాబును బిగ్గరగా చదువమని అడగండి. వారు అదే విషయం ఎందుకు ఇతరులతో పంచుకుంటారో వివరించమనండి.
- తరువాత వారు ఏ పరిస్థితుల్లో నిశ్శబ్దంగా ఉండాలి, ఏ పరిస్థితుల్లో వారు తమ భావాలను / సమాచారాన్ని ఇతరులతో పంచుకోవాలో విద్యార్థులతో మాట్లాడండి.
- విద్యార్థులను తాము అసౌకర్యంగా / ఆందోళనగా / సిగ్గుగా భావించినప్పటికీ ఎవరితోను పంచుకోలేని పరిస్థితులను రాయమని ప్రోత్సహించవచ్చు.
- ఇతరుల చర్యలు / ప్రవర్తనలు అసౌకర్యంగా అనిపించేవాటిని గూర్చి విద్యార్థులతో చర్చించండి, ఇలాంటివాటిని కుటుంబ సభ్యులతో, స్నేహితులలతో, ఉపాధ్యాయులతో చెప్పాలి.

**విద్యార్థులు తమ భావాలను సాధికారంగా వినిపించడానికి కృత్యం :**

- వ్యక్తులు ఇతరులను బాధపెట్టే మార్గాల గురించి విద్యార్థులు అనుకునే వాటిని రాయమనండి.
- వారి ప్రతిస్పందనలను రెండు గ్రూపులుగా విభజించండి.

శారీరకంగా హాని కలిగించడం మరియు వారి భావాలకు హాని కలిగించడం

- శరీరానికి హాని కలిగించే చర్యలు, కొట్టడం, నెట్టడం, గట్టిగా కొట్టడం, లైంగిక వేధింపులు.
- భావాలను బాధించే చర్యలు: నీచంగా చూడటం, అరవడం, అవమానించడం, పాఠశాలలో ఒంటరిని చేయడం, ఇంటిలో / బయట బంధించబడటం, స్నేహితులు మీతో మాట్లాడకుండా ఉండటం, మీకు అసౌకర్యంగా అనిపించే పనులను చేయమని బలవంతం చేయడం.
- శరీరాన్ని బాధించే విషయాలు మన భావాలను కూడా బాధపెడతాయని వివరించండి. ఈ విషయాలు విచారాన్ని, అభద్రతను, కోపాన్ని, తిరస్కరింపబడిన భావనను, అవమానకరమైన అనుభూతిని కలిగిస్తాయి.

- విద్యార్థులను అడగండి
- ఎవరైనా మీ శరీరాన్ని లేదా/ మీ భావాలను బాధపెట్టారా?
- మనల్ని మనం బాధపెట్టగలమా? ఎలా?
- ఒక స్నేహితుడు, బంధువు, ఉపాధ్యాయులు -- మనల్ని బాధపెట్టే అవకాశం ఉందా? ఇది జరిగితే, మనము ఎవరితో మాట్లాడతాము/ ఎవరికి చెబుతాము?

విద్యార్థులను చేయి తెరిచి దాని రూపురేఖలను కాగితంపై గీయమని చెప్పండి.

ఇప్పుడు వారి భావాలను పంచుకోగల 5గురు వ్యక్తుల గురించి ఆలోచించమని వారిని అడగండి (వీరిలో కనీసం 4 గురు పెద్దలు ఉండాలని వారికి చెప్పండి) ప్రతి 5 వేళ్ళ మీద అలాంటి 5గురు వ్యక్తుల పేర్లు రాయమని వారిని అడగండి.

- ఈ వ్యక్తులు గురించి వారు ఇష్టపడేదాన్ని రాయమని / పంచుకోవాలని వారిని అడగండి.
- తరగతిలో ఇతరులతో మీరు వారిని ఎందుకు విశ్వసిస్తారో తెలపమనండి. మీరు నమ్మే వ్యక్తి యొక్క లక్షణాలను చర్చించండి. అవసరం వచ్చినప్పుడు, అసౌకర్యం మొదలైనవి కలిగినపుడు ఏ వ్యక్తులకైతే వినిపించాలనిపిస్తుందో, వారి లక్షణాలను విద్యార్థులు తెలుసుకోవడానికి ఇది సహాయపడుతుంది.

తరగతి గదిలో నేర్చుకోవడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారు. విద్యార్థులు సురక్షితంగా మరియు చక్కటి వ్యవస్థీకృత వాతావరణంలో ఉన్నప్పుడు (శారీరకంగా మరియు మానసికంగా) వారు గరిష్ట స్థాయిలో నేర్చుకుంటారని తెలుసుకోవాలి. ఉపాధ్యాయులు తరగతి గదిలో అటువంటి వాతావరణాన్ని అభ్యాసకులందరికీ కల్పించడంలో కృషిచేస్తారు. అభ్యాసకులు సురక్షితంగా మరియు నమ్మకంగా ఉన్నప్పుడు వారు పాఠశాలకు హాజరు కావడానికి, అభ్యసనలో పాల్గొనడానికి మరియు వారు తమచుట్టూ విషయాన్ని అన్వేషించడానికి, అవగాహన చేసుకోవడానికి ప్రోత్సహింపబడతారు. చుట్టుపక్కల జరుగుతున్నవన్నీ అర్థంచేసుకొని ఆ వాతావరణాన్ని గుమనిస్తారు.

దీనికోసం, ఉపాధ్యాయులు ఈ కింది చర్యలను తీసుకోవాలి.

- పిల్లల అందరి బాల్యం గురించి తరగతిగదిలోనే కాకుండా, తల్లిదండ్రుల సమావేశ సమయంలో తల్లిదండ్రులతో మాట్లాడుతున్నప్పుడు కూడా ప్రముఖంగా వ్యక్తపరచండి. దీనివల్ల వారి ఆత్మగౌరవం మరియు విశ్వాసం పెంపొందుతుంది.
- పిల్లలు తమ వ్యక్తిగత సమస్యల గురించి మాట్లాడేటప్పుడు వారు భయపడకుండా ఉండడానికి, నమ్మకమైన సంబంధాన్ని పెంపొందించడానికి పిల్లలకు తల్లిదండ్రులతో సత్సంబంధాల ఏర్పాటుకు కృషిచేయాలి.
- ఆరోగ్యకరమైన తరగతి గది నిబంధనలను అభివృద్ధి చేయడం, తరగతి గది వాతావరణాన్ని సురక్షితంగా మారుస్తుంది.



SCERT TELANGANA

- అసాధారణ ప్రవర్తనలు మరియు ఒత్తిడి సంకేతాల గుర్తించి, గమనిస్తూ అప్రమత్తంగా ఉండి, వాటిని తగిన విధంగా పరిష్కరించడానికి వ్యూహాలను అభివృద్ధి చేయండి.

- విద్యార్థుల భద్రత కోసం వారి రక్షణ / ఫిర్యాదుల పద్ధతులకు, చట్టాలకు సంబంధించిన సమాచారాన్ని అందించాలి.

చైల్డ్ హెల్ప్‌లైన్ మరియు POCSO E-Box మొదలగువాటిని విద్యార్థులకు తెలియజేయాలి.

ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి బాగా చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నారని మరియు వారిలో నిర్దిష్ట బలాలు మరియు సామర్థ్యాలు ఉన్నాయని నమ్మాలి. ఈ నమ్మకంతో వారు తమ విద్యార్థులందరినీ వారి విద్యా వ్యక్తిగత మరియు సామాజిక జీవితంలో ఉత్తమ స్థాయిని ప్రదర్శించడానికి, ప్రేరేపించడానికి మరియు నిమగ్నం చేయడానికి ప్రయత్నించాలి.

ఉపాధ్యాయులు ఒక మార్గదర్శి పాత్రను కూడా పోషిస్తారు. వీలైనంత ఉత్తమంగా విద్యార్థులను ఉంచడానికి ప్రయత్నిస్తారు. పాఠశాలను మరియు ఆస్వాదించడానికి విద్యార్థులను ప్రోత్సహించడం కూడా ఇందులో ఉంటుంది.

ఉపాధ్యాయులు తరగతి గదుల్లో,గ్రంధాలయం, క్రీడామైదానంలో అభ్యసనకు మరియు తరగతుల మధ్య విరామ సమయంలో కూడా విద్యార్థులను గమనిస్తారు. విద్యార్థుల అవసరాలు, సమస్యలను అలాగే వారి ప్రవర్తనలో ఏవైనా వ్యత్యాసాలుంటే వాటిని అర్థం చేసుకొనే ప్రత్యేకమైన స్థితిలో ఉపాధ్యాయులు ఉండాలి. ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో తరచూ సంభాషించాలి. అందువల్ల, విద్యార్థి యొక్క సామాజిక – భావోద్వేగ ఆందోళనలు మరియు ఇతర సమస్యల గురించి వారికి సమాచారం లభిస్తుంది. పాఠశాలలోని ఇతర నిపుణులకన్నా, ఉపాధ్యాయులు తమ విద్యార్థులను తెలుసుకోవడంలో కీలకపాత్రను పోషిస్తారు. పరస్పర విశ్వాసం మరియు గౌరవం ఆధారంగా ప్రతి విద్యార్థితో సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి ఉపాధ్యాయులకు ఇది తగినంత అవకాశాన్ని ఇస్తుంది. మరియు ఈ ప్రక్రియలో విద్యార్థులకు ఉపాధ్యాయులు సమర్థవంతమైన సహాయకులుగా మారుతారు.

**వ్యక్తిగత, సామాజిక లక్షణాలను అర్థం చేసుకోవడానికి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు కృత్యం :**

తరగతిని 4-5 మంది సభ్యుల గ్రూపులుగా విభజించి, బోర్డుపై రాసిన వివిధ వ్యక్తిగత సామాజిక లక్షణాల జాబితా నుండి భద్రత మరియు సునిశితభావం, స్వీయ మరియు ఇతరులను గౌరవించడం, సహకారం, జట్టు కృషి, సహనం, సమర్థవంతమైన భావప్రసారం నాయకత్వం మొదలైన లక్షణాలను ఎంచుకోవాలి. అది ఆ సమూహం యొక్క పేరు అవుతుంది.

- ఈ కింది అంశాలను హైలైట్ చేస్తూ ఎంచుకున్న లక్షణం గురించి చర్చించడానికి జట్టు సభ్యులు / విద్యార్థులను అడగండి, మరియు వారు చర్చించిన వాటిపై ప్రదర్శన ఇవ్వండి. వారు ఎంచుక్న లక్షణం (నాణ్యత) గురించి వారు ఏమి అర్థం చేసుకుంటారు? వారికి (ఉపాధ్యాయుడు / విద్యార్థి) దానికి ఔచిత్యం ఏమిటి?

- వారి దైనందిన జీవితంలో (ఉపాధ్యాయుడు / విద్యార్థిగా) నైపుణ్యం / నాణ్యతను ఎంత ఉత్తమంగా ప్రదర్శించవచ్చు?
- ఈ గుణం వారి చుట్టూ ఉన్న ఇతరులపై (పాఠశాల/ఇంట్లో మొదలైనవి) ఎలాంటి ప్రభావం చూపుతుంది?

ఈ లక్షణాల యొక్క ప్రాముఖ్యతను గ్రహించడానికి ఈ కృత్యం ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు సహాయపడుతుంది.

- ప్రవర్తన మరియు చర్యల ద్వారా వాటిని ఎలా చిత్రీకరించవచ్చో అర్థం చేసుకోండి.

## REFERENCES

*Guidance in Action.* 2017. Department of Educational Psychology and Foundations of Education, NCERT.

*Introduction to Guidance.* 2017. Department of Educational Psychology and Foundations of Education, NCERT.

*Psychology Textbook for Class XI.* 2018. Department of Educational Psychology and Foundations of Education, NCERT.

*Psychology Textbook for Class XII.* 2018. Department of Educational Psychology and Foundations of Education, NCERT.

*The Counselling Process and Strategies.* 2017. Department of Educational Psychology and Foundations of Education, NCERT.

SCERT TELANGANA